తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ గురువారం 11 - 06 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 1

# టీపీసీసీ నాయకుడు యుగంధర్ జన్మదిన వేడుకలు

## ఎంపీ చామల ఆశీస్సులు తీసుకున్న యుగంధర్





**ప్రజావారధి/మోత్కూరు**

మోత్కూరు మండలం సదర్శాపురం గ్రామానికి చెందిన టీపీసీసీ నాయకుడు, అడ్వకేట్ పర్రెపాటి యుగంధర్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ కిరణ్‌కుమార్ రెడ్డి యుగంధర్‌కు శాలువా కప్పి సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. కాంగ్రెస్ యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, మోత్కూరు మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ బీసు శ్రీకాంత్ గౌడ్ నాయకులు రవి, శ్రవణ్ తదితరులు యుగంధర్‌ను సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.